ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HV337

ఆంధ్రజ్యోతి

ఉదయం

★ ★ ★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 339

విజయవాడ, జూన్ 13, 1975 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు



రవి కళాశాల
గుంటూరు – 2

12-6-75 న జరిగిన మా ప్రకటనలో హాస్టలు వసతి మెడికల్ ఎంట్రన్స్‌లోని డాక్టరు మాత్రం లేదని చదువుకొనగోరుతున్నాము.

121943

లోకసభకు ప్రధాని ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు

అయితే, తీర్పు అమలును 20 రోజుల పాటు నిలుపుదల చేస్తూ న్యాయమూర్తి శ్రీ సిన్హా ఉత్తర్వు

ఇందిరా గాంధి ఆరేళ్ళ వరకు ఎన్నికలలో పాల్గొనరాదని ఆదేశం

ప్రభుత్వోద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని, అవినీతికి పాల్పడినట్టు వివరణ

అలహాబాద్, జూన్ 12—

లోకసభకు 1971 లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు నేడు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది.

లోకసభ ఎన్నికలలో ఆమె అవినీతి చర్యలకు పాల్పడినారని, ఆరేళ్ళవరకు పార్లమెంట్ లేదా లెజిస్లేచర్‌కు పోటీ చేయరాదని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగ్‌మోహన్‌లాల్ సిన్హా తన తీర్పులో పేర్కొన్నారు.

అయితే, ప్రధాని న్యాయవాది అభ్యర్థనను పురస్కరించుకొని ఆ తీర్పు, ఉత్తర్వు అమలును 20 రోజుల వరకు నిలుపుదలచేస్తూ శ్రీ సిన్హా ఆదేశించారు.

ప్రజా ప్రాతినిధ్యం చట్టానికి 1974 లో చేసిన సవరణ చెల్లుతుందని ఆయన ప్రకటించారు.

శ్రీ రాజ్‌నారాయణ్

శ్రీ యశ్‌పాల్ కపూర్ కేంద్ర ఆహార వ్యవసాయ శాఖలో గెజిటెడ్ అధికారిగా పనిచేస్తున్నప్పుడు తన ఎన్నికల విజయానికనుగుణంగా సహాయాన్ని ప్రధాని స్వీకరించడం అవినీతి చర్యగా న్యాయమూర్తి శ్రీ సిన్హా పరిగణించారు.

లాయ్‌బరేలీలో శ్రీమతి గాంధి ఎన్నికకు సహకరించడానికి ఉత్తరప్రదేశ్ అధికారులు ఏర్పాటు చేయడం, అక్కడ పోలీసు బలగాన్ని వుంచడం కూడా అవినీతి చర్యగా న్యాయమూర్తి పేర్కొన్నారు.

ఈ కేసు విచారణలో శ్రీ రాజ్ నారాయణ్‌కు అయిన వ్యయాన్ని శ్రీమతి గాంధి చెల్లించాలని కూడా ఆదేశిస్తూ ఉత్తర్వు చేశారు.

శ్రీమతి గాంధి ఆరేళ్ళపాటు పార్లమెంటుకు గాని రాష్ట్ర లెజిస్లేచరుకు గాని పోటీ చేయరాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

ప్రజా ప్రాతినిధ్య చట్టం 123 (7) వ సెక్షన్ అనుసరించి శ్రీమతి గాంధి అవినీతి చర్యలకు పాల్పడినట్టు హైకోర్టు అభిప్రాయపడింది.

తన ఎన్నికలలో విజయసాధనకు శ్రీమతి గాంధి ఉత్తరప్రదేశ్ గెజిటెడ్ అధికారుల సహాయం తీసుకొన్నారని కోర్టు అభిప్రాయపడింది.

ప్రధాని సెక్రటేరియట్‌లో ప్రత్యేక డ్యూటీలో వున్న అప్పటి అధికారి శ్రీ యశ్‌పాల్ కపూర్ ఉత్తరప్రదేశ్ కేంద్ర

1975 జూన్ 13 శుక్రవారం	1975 జూన్ 14 శనివారం
శ్రీ రాక్షస నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పంచమి: సా॥ 6.15 శుక్రవారం: సా॥6.57 వర్జ్యం: లేదు	శ్రీ రాక్షస నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ షష్ఠి: సా॥ 6.04 ఆశ్రేష: సా॥ 6.40 వ: ఉ॥ 7.4 మొ 8.35 వ వ: తె॥ 4.54 మొ

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ ధార్

సోవియెట్ యూనియన్‌లో ఇండియా రాయబారి శ్రీ దుర్గా ప్రసాద్ ధార్ అకాల మృతితో ఇండియా ఒక దౌత్యనీతి నిపుణుని కోల్పోయిందని చెప్పవచ్చు.

చాలాకాలంగా కాశ్మీర్‌లో ఉపమంత్రిగాను, మంత్రిగాను వివిధ శాఖలలో అనుభవం గడించినప్పటికీ, మాస్కోలో ఇండియా రాయబారిగా నియమితుడయ్యేవరకు శ్రీ ధార్ జాతీయరంగానికి అంతగా పరిచితుడు కాడు. ఆయనలోని రాయబార నిర్వహణ కౌశలాన్ని, దౌత్యనీతి నైపుణ్యాన్ని గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ రంగాలలో వాటి రాణింపుకు అవకాశం కల్పించింది ప్రధాని ఇందిరా గాంధియే.

తనకు లభించిన అవకాశాన్ని శ్రీ ధార్ సమర్థంగా వినియోగించుకున్నారు. ఇండియా, సోవియెట్ యూనియన్‌లమధ్య సన్నిహిత సహకారసాధనకు ఆయన చేసిన కృషి ఫలించింది. ముఖ్యంగా బంగ్లాదేశ్ సమస్యపై జరిగిన ఇండో-పాక్ యుద్ధ సమయంలో కొన్ని విదేశాల బెదరింపులనుంచి తిరుగులేని కవచంగా మనకు ఉపయోగపడిన ఇండో-సోవియెట్ మిత్రత్వ, పరస్పర సహకారం ఒడంబడికకు శిల్పి శ్రీ ధార్ అని చెప్పవచ్చు.

ఆ తరువాత ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య సహకార సాధనలో కూడా ఆయన ప్రముఖ పాత్ర వహించారు. అందువల్లనే మన విదేశాంగ విధాన సమన్వయ కర్తగా ఆయనకు ప్రత్యేక స్థానం లభించింది. ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సిమ్లా ఒప్పందాన్ని సాధించడంలో సయితం శ్రీ ధార్ గణనీయమైన పాత్రనే నిర్వహించారు.

అయితే, దౌత్యనీతి వ్యవహర్తగా ప్రదర్శించిన పాటవాన్ని కేంద్రంలో ప్లానింగ్ మంత్రిగా ఆయన ప్రదర్శించలేకపోయారు. రాయబారిగా సాధించిన విజయాన్ని మంత్రిగా పొందలేకపోయారు. అందువల్ల, దౌత్యనీతి రంగంలోనే ఆయన హెచ్చుగా రాణించగల రన్న భావంతో తిరిగి రష్యాకు రాయబారిగా పంపడం జరిగింది.

కాశ్మీర్‌లోని ఒక పెద్ద జమీందారీ కుటుంబంలో జన్మించినప్పటికీ, అక్కడి జమీందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించడంతోనే జీవితాన్ని ఆరంభించడం శ్రీ ధార్ జీవితంలోని ప్రత్యేకత. అభ్యుదయ, రోషనీ భావాలుగల శ్రీ ధార్ ఈ దశాబ్దంలో మన దేశ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించారు.

ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను గురించి అంతర్జాతీయ వేదికలపై విడమర్చి చెప్పడంలో ఆయన కృతకృత్యులైనారు. కొండజాతి దుండగీండ్రు కాశ్మీర్‌పై దాడిచేసినప్పుడు దాని రక్షణలో కూడా ఆయన కీలకమైన పాత్రనే నిర్వహించి, కాశ్మీర్ ప్రజల ప్రేమాభిమానాలకు పాత్రులైనారు.

శ్రీ ధార్ మృతి కాశ్మీర్ రాజకీయ రంగానికి, భారతదేశపు దౌత్యనీతి రంగానికి తీరని వెలితి.

ప్రజా ప్రాతినిధ్యం చట్టం 123 (7) వ సెక్షన్

న్యూఢిల్లీ, జూన్ 12 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికను కొట్టివేస్తూ తీర్పు ఇవ్వడానికి దారితీసిన ప్రజా ప్రాతినిధ్యం చట్టం 123 (7) వ సెక్షన్‌లో ఈ క్రింది విధంగా వుంది:

ఎన్నికల నిధులను సంపాదించడానికి అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు ఈ క్రింది పేర్కొన్న విధంగా జరిగినట్లయితే ఆయన ప్రభుత్వ ఉద్యోగుల సహాయాన్ని పొందడం, లేదా అందులో నియమించడం చట్ట సమ్మతంకాదు:

ఎ) గెజిటెడ్ ఆఫీసర్ లేదా స్టేషనరీ ఆఫీసర్ మేజిస్ట్రేట్ సివిల్ న్యాయస్థానాల సిబ్బంది పోలీసులు, ఇతర యితర ఉద్యోగులు పనిచేయడం, పనిచేస్తూ వారు ఆయన ప్రయోజనాలకు పనిచేయడం, లేదా అందులో నియమించడం చట్ట సమ్మతంకాదు:

శ్రీమతి గాంధి ఎన్నికపై హైకోర్టు తీర్పు

(1 వ పేజీ తరువాయి)

తన తీర్పు అమలును 20 రోజులపాటు వాయిదా వేస్తూ జస్టిస్ సిన్హా ఉత్తర్వులు జారీచేశారు.

ఈ తీర్పు సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేస్తే ఆ అప్పీలుపై ఉత్తర్వు అయ్యేవరకు కాళ్లదు. [illegible]

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యాయవాది దేశ్‌పాండే అంటోంది తమకు సంతృప్తికరంగా వున్నాయని, తన తీర్పు అమలును 20 రోజులు నిలుపుదల చేయడానికి తగిన కారణాలు కలవని తాను భావించానని జస్టిస్ సిన్హా పేర్కొన్నారు.

తీర్పు సర్టిఫికేట్ ప్రధాని తరఫు అంగీకరించడానికి నిరాకరించారు. అదేవిధంగా ప్రధాని ఇందిరాగాంధి న్యాయవాది కోరారు. కాపీల సర్టిఫికేట్ ప్రతులు రేపటివరకు అందవని అనుకుంటున్నారు.

జస్టిస్ సిన్హా తీర్పు ప్రకటించిన వెంటనే అన్యాయస్థానం ముందు గుమిగూడిన జనసమూహం కోర్టు హాలు మందిరంలను తూడా విస్మరించి లోపలికి వెళ్ళి సన్నాహ ప్రకటనిస్తూ నినాదాలు చేశారు.

శ్రీ రాజ్‌నారాయణ్ జూనియర్ న్యాయవాది శ్రీ ఆర్. పి. శ్రీవాస్తవను ప్రజలు తమ భుజాలమీద ఎక్కించుకొని కోర్టు హాలు చుట్టూరికి వీధులలో తిరిగారు.

శ్రీ రాజ్‌నారాయణ్ తరఫున వాదించిన శ్రీ శాంతిభూషణ్ నేడు కోర్టులో హాజరు కాలేదు.

ప్రధాని ఇందిరా గాంధి ఓటర్లను కానుకలు ఇవ్వడం ద్వారా లంచాలు ఇచ్చారన్న ఆరోపణలను న్యాయమూర్తి తోసిపుచ్చారు.

ఆయన దూరము ఎన్నికల చిహ్నంగా ఉపయోగించడం అవినీతి చర్య కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్ళడానికి ప్రధాని ఉపయోగించిన వాహనాలు మీ సొంతమని ఆరోపణలను కూడా న్యాయమూర్తి త్రోసిపుచ్చారు.

రాయ్‌బరేలీనుంచి లోక్ సభకు ప్రధాని ఇందిరా గాంధి ఎన్నికను సవాలు చేస్తూ 1971 ఎప్రిల్ 24వ తేదీన శ్రీ రాజ్‌నారాయణ్ పిటిషన్ దాఖలు చేశారు.

రాయ్‌బరేలీనుంచి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికను సవాలు చేస్తూ శ్రీ రాజ్‌నారాయణ్ పిటిషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తీర్పు 258 పేజీలు వుంది. శ్రీ యశ్‌పాల్ కపూర్‌తో సహా ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సహాయాన్ని ప్రధాని పొందడం అవినీతి చర్యగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించి, దానికి అనుగుణంగా 1971 జనవరి 1 వ తేదీన తాను నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ప్రధాని చేసిన వాదనను న్యాయమూర్తి అంగీకరించలేదు. 1970 డిసెంబర్ 29 వ తేదీనే ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించబడినట్లు న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. (అదేరోజున అనే ఫిల్లర్ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడారు.)

ఎన్నికలలో విజయసాధనకు 1971 జనవరి ఎనిమిదవ తేదీ నుంచి 14వ తేదీ వరకు శ్రీ యశ్‌పాల్ కపూర్ సహాయాన్ని ప్రధాని స్వీకరించారని శ్రీ సిన్హా ప్రకటించారు. శ్రీ యశ్‌పాల్ కపూర్ అన్న వరకు పరిశీలించిన ప్రభుత్వంలో గజెటెడ్ అధికారి అని ప్రధాని స్పెషలిస్టులో స్పెషల్ డ్యూటీ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని, అది ప్రజాప్రాతినిధ్యం చట్టం 123 (7) సెక్షన్ కిందకు అవినీతి చర్య అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

జస్టిస్ సిన్హా తన తీర్పులో ప్రధానమైన అంశాలు మీద తమ తమ వాదనలు కోర్టులో వినిపించడానికి ముందు హైకోర్టు రాజ్‌నారాయణ్ అనుయాయులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ రాజ్‌నారాయణ్ ఎన్నికల పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు నిర్ణయంలో ప్రధాని అంశాలు ఇవి:

1. 1971 జనవరి 1 వ తేదీ. ఫిబ్రవరి 25 వ తేదీన రాయ్‌బరేలీ నియోజకవర్గానికి సంబంధించి లోక్‌సభ పోటీకి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం ప్రధాని చేసిన వాదనను న్యాయమూర్తి అంగీకరించలేదు. 1970 డిసెంబర్ 29 వ తేదీనే ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించబడినట్లు న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. (అదేరోజున అనే ఫిల్లర్ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడారు.)

2. జిల్లా మెజిస్ట్రేట్ పోలీసు సూపరింటెండెంట్, రాయ్‌బరేలీ హోదాలో ఉన్నారు అనడం వీరు ఎన్నికల విధులను నిర్వహించడం.

3. శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికకు సహకరించడానికి యశ్‌పాల్ కపూర్ అధికారి అయిన తర్వాత తన పదవికి 1974 జనవరి జస్టిస్ సిన్హా రాజీనామా చేశారు.

258 పేజీల తీర్పు

శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికను సవాలు చేస్తూ వ్యక్తిగత శ్రీ రాజ్‌నారాయణ్ హైకోర్టు న్యాయమూర్తి తీర్పు 258 పేజీలు వుంది. శ్రీ యశ్‌పాల్ కపూర్‌తో సహా ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సహాయాన్ని ప్రధాని పొందడం అవినీతి చర్యగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించి, దానికి అనుగుణంగా 1971 జనవరి 1 వ తేదీన తాను నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ప్రధాని చేసిన వాదనను న్యాయమూర్తి అంగీకరించలేదు. 1970 డిసెంబర్ 29 వ తేదీనే ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించబడినట్లు న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. (అదేరోజున అనే ఫిల్లర్ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడారు.)

ఎన్నికలలో విజయసాధనకు 1971 జనవరి ఎనిమిదవ తేదీ నుంచి 14వ తేదీ వరకు శ్రీ యశ్‌పాల్ కపూర్ అన్న ప్రధాని స్వీకరించారని శ్రీ సిన్హా ప్రకటించారు. శ్రీ యశ్‌పాల్ కపూర్ అన్న వరకు పరిశీలించిన ప్రభుత్వంలో గజెటెడ్ అధికారి అని ప్రధాని స్పెషలిస్టులో స్పెషల్ డ్యూటీ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని, అది ప్రజాప్రాతినిధ్యం చట్టం 123 (7) సెక్షన్ కిందకు అవినీతి చర్య అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

జస్టిస్ సిన్హా తన తీర్పులో ప్రధానమైన అంశాలు మీద తమ తమ వాదనలు కోర్టులో వినిపించడానికి ముందు హైకోర్టు రాజ్‌నారాయణ్ అనుయాయులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ రాజ్‌నారాయణ్ ఎన్నికల పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ప్రధాని ఎన్నికను రద్దుచేస్తూ కోర్టు ఇచ్చిన తీర్పుకు సంబంధించి ప్రధాని ఇందిరా గాంధి ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేసుకునే వరకు, తనకుకూడా హైకోర్టు రక్షిస్తారని నోటీసు ఇచ్చే హక్కు ఉన్నదని శ్రీ రాజ్‌నారాయణ్ చేసిన విజ్ఞప్తిని "ప్రతి" దాఖలుపై దాఖలు చేశారు.

ఈ తీర్పు వెలువడ్డ శ్రీమతి గాంధి దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ సంబంధంగా హాజరయ్యే హక్కుకూడా ఈ "ప్రతి" దాఖలుపై శ్రీ రాజ్‌నారాయణ్‌కు సంక్రమిస్తుంది.

శ్రీ డి. పి. ధార్ మృతి

(1 వ పేజీ తరువాయి)

కాశ్మీర్ ప్రధానత్వం నేడు ప్రధాన్యతా రాష్ట్రాలలో ఒకటి అయ్యేందుకు పెద్ద ప్రతిబంధకం ఏర్పడింది.

అయన భౌతికకాయాన్ని ఇక్కడికి తీసుకు తమకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ప్రభుత్వ నిర్ణయం విరమించుకొన్నది. ప్రధాన్యత భరతజాతి ఏకతాభావాన్ని అనుసరించేలా

కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా, కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిలతో సహా ఎలుగుచు శ్రీధార్ కుటుంబానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులతో మరియు సానుభూతి తెలిపారు.

ప్రధాని సంతాపం

శ్రీ ధార్ మృతిపట్ల తీవ్రంగా అత్యంత ప్రగాఢ సంతాపం. గత్యంతరమైన వారసుడు కోల్పోయాడు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

మూడు దశాబ్దాల కాలం అవిశ్రాంత సేవలందించిన మా స్నేహితుడు ఇక్కడికి వచ్చి వెళ్ళడం ఇంత త్వరలో నే ఆయన మనలను కాళ్ళంగా వీడతారని గనక అనుకోలేదని ప్రధాని అన్నారు.

శ్రీ డి. పి. ధార్ "అసామాన్య కృషి సంపన్నుడు. మేధావి అని ప్రధాని వర్ణించారు.

"ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా కలిగించింది. విచారం. ఆయనకు అత్యంగా అసంతృప్తి మిగుతగల సంస్కారం ఆయనది" అని ప్రధాని అన్నారు.

"బంగ్లాదేశ్ సంక్షోభకాలంలోను, దేశ పరిస్థితి కేంద్ర మంత్రివర్గ సభ్యుడుగాను ఆయన సేవ ప్రశంసనీయం. పోలిలిజంలో, న్యాయపరిజ్ఞానంలో ఆయన విశ్వాసం అచంచలం. "దేశంపట్ల ప్రేమ, దేశ శ్రేయస్సుకు సంబంధించిన ప్రతి విషయంపట్ల శ్రద్ధ ఆయనకు అత్యంత అనాసక్తిదాయకమైనవి."

"విద్యార్థిదశనుంచి జాతీయోద్యమంలో పాల్గొంటూ నాకు శ్రీ ధార్ పరిచయం. ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా కలిగించింది విచారం. ఆయన మృతి నాకు ప్రధానంగా కలిగించింది.

APSCC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)

రిజిష్టర్డు ఆఫీసు : 6-3-119, బేగంపేట,

హైదరాబాద్-500016.

నోటిఫికేషన్ నెం. 25/Adm. తేదీ : 3-6-1975.

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుజిల్లాలో శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు పవర్ హౌస్ నిర్మాణ పనులు చేయుటకు మాకు మేనేజింగ్ డైరెక్టర్ జనరల్ కాంట్రాక్టులు కావలెను. మేజర్ మెకానికల్ డామ్ పనులు చేయుటకు ఈ పనివారికి ఇప్పటికే మంచి అవకాశం. పని వచ్చే నాలుగేళ్ళు జరుగును. కాంట్రాక్టులకు అన్ని సౌకర్యాలు సమకూర్చబడును.

అర్హతగల కాంట్రాక్టర్లు, పనివారు శ్రీశైలం డామ్ సైటివద్ద వున్న మా సూపర్ ఇంటెండెంటు సార్మాప్రైజెస్ వద్దకు లేదా కర్నూలు జిల్లా నుండి 192 కి. మీ. దూరంలో వున్నది. ఒంగోలు, గుంటూరులనుండి నేరుగా అందుబాటులో వున్నది.

మేనేజింగ్ డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (ప్రజాపనులశాఖ)

వంశధార ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం—/75-76

ఈ క్రింద వివరించిన పనులు చేయుటకై ప్రఖ్యాతిగల వర్తకుల నుండి సీలువేసిన టెండర్లు దాఖలు చేయుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు మరియు స్థలము	అంచనా విలువ	ధరావతు సొమ్ము	పనిని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారాలు అమ్మే తేదీ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు తెరచే తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	
1.	డాయిండ్లు నిర్మాణము మరియు కర్మాణము వద్ద 16 గేట్ల రాగి రేకులు	4 ఎం. టన్నుల (నాలుగు మెట్రిక్ టన్నులు)	2,00	10.30	15 దినములు	8-8-75	

1. టెండరు డాక్యుమెంట్ల ఖరీదులు మాకు చెల్లించి అందుకొనుటకు ఆఖరు తేదీ 21—7—1975 సా. 4 గంటలు. టెండరు షెడ్యూలు తారీఖు ప్రారంభపు తేదీ: 25—7—1975.
2. పైన తెలుపబడిన (7)వ కాలములోపు గుర్తింపబడిన లేక సా. 4 గంటల వరకు లేదా అంతకుముందుగా యీ క్రింద వివరించబడిన చోట టెండర్లు అందుకొనబడును. మరియు పనిని ఆరవ తేదీ తేదీగా 8-8-75 నాడు సాయంత్రము 4-30 గంటలకు తెరవబడును. ప్రకటింపబడిన లేక లాయకు యీ క్రింది నిబంధనలతో ఆఫీసునుండి ఆఫీసు పని దినములలో దొరకవచ్చును. ఆఫీసు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డామ్ సైట్ వద్ద వున్న టెండర్ పెట్టెలో టెండరు డాక్యుమెంట్లు వేయవచ్చును. శ్రీకాకుళం నందు సైట్ వద్ద డామ్ అప్ ఇండియా యిచ్చు ఇన్ఫర్మేటివ్ ఇంజనీరు వి. డబ్ల్యు. డి. వంశధార ప్రాజెక్టు డివిజన్, హీరమండలం వారికి చిరునామాకు టెండరు డాక్యుమెంట్ల ఖరీదును డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో దాఖలు పర్చవచ్చును.
4. టెండరు డాక్యుమెంట్ల పోస్టుద్వారా పంపవలసినట్లు దరఖాస్తుదారులు ప్రత్యేకముగా తమ దరఖాస్తులందు కోరినచో టెండరు డాక్యుమెంట్ల పోస్టుద్వారా పంపబడును. అట్లు కోరినచో, టెండరు డాక్యుమెంటు అందుకొనుటకు డిమాండు డ్రాఫ్టు మూలముగా అవసరము. 5 వర్షించవలెను. వాపసు రావాణాలో కలిగే ఏ అల్యములకు గాని, నష్టములకుగాని ఈ డిపార్టుమెంటు పూర్తి బాధ్యత వహించదు. టెండరు డాక్యుమెంట్ల వస్తువు చేయబడియో లేక ఆత్మవిశ్వాసపు కొరవడుట వలన ఊరక రద్దు చేయబడినప్పుడు, టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరుగు ఇవ్వబడదు.

(సం) ఎం. ఎల్. స్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు (పి. డబ్ల్యు. డి.),
శ్రీకాకుళం సర్కిల్, శ్రీకాకుళం.

638/Advt/75/5-6-75

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

మంచిర్యాల, ఇదిలాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగముండిన సింగరేణి కాలరీస్ హైస్కూలులో దిగువ ఉద్యోగములకు దరిదాపుగా కొరకబడుచున్నవి. క్లాసులు ఇంగ్లీషు మీడియంలో నడుపబడును.

1. హెడ్‌మాస్టరు: గ్రేడ్ రు. 230-15-380-20-480

అర్హతలు మరియు అనుభవము :

హైస్కూలు హెడ్‌మాస్టరుగా కనీసం 3 సంవత్సరముల అనుభవముతో యం. ఎ., బి. ఇ. ఇడి., లేక బి. ఎ., బి. ఇ. ఇడి., ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే గుర్తింపబడిన హెడ్‌మాస్టర్స్ అకౌంట్స్ టెస్టు పాసైవుండాలి. మాదిరి ఎస్. ఎస్. ఎల్. సి. మరియు అగ్రెసివ్ సామర్థ్యముగలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2. బి. ఇడి. లెక్చరర్స్: గ్రేడ్ రు. 150-10-300

అర్హతలు మరియు అనుభవము : ఆనర్స్ మెథడ్స్‌లో (టెయిలరింగ్‌తో సైన్స్ లేదా అర్థ గ్రాడ్యుయేట్స్ అంగా సైన్సు బి. ఎస్. సి., లెక్కలు మరియు వార్టీ సైన్సు యం. ఎస్. సి. ఇంగ్లీషు మరియు సోషల్ స్టడీసులకు అర్హత గ్రాడ్యుయేట్లు లభించనప్పుడు, తెలుగు మెయిన్ లేక కు. ఓ. ఎల్. సి. ఎ. మరియు హిందీకి ప్రవీణ ప్రచారక్ అర్హతలు కలవారు కావలెయున్నారు.

3. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు: గ్రేడ్ రు 130-8-210-10-300

అర్హతలు :

బి. పి. యి. లేక సమాన పరీక్ష పాసు కావాలి. మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందిన వారు కావలెయును.

(గ్రేడులు మరియు అలవెన్సులు అన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో అర్హులు చేయుదు)

4. ఇతర విషయాలలో సమానంగా బిడింగ్ అవధి మీద లభించిన స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

పై ఉద్యోగములకు ఎక్కువమంది పోటీపడుదురు. దీనివల్ల అభ్యర్థులు సమాచారము లో వారి అర్హతలను 30—10—1975 లోపు వారికి తెలియ గలిగిన "సెక్రటరీ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, పి. ఓ. మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్" వారికి ఎంపికలు.

(1) పేరు (2) తండ్రి/భర్త పేరు (3) పుట్టిన తేదీ - వయస్సు - పుట్టిన ప్రదేశము (4) కులము (i) మతం (ii) జాతీయత (5) అర్హతలు మరియు అనుభవము (6) మెయిన్లు సబ్జెక్టులు / మెయిన్లు గ్రూపులు / మేజరు సబ్జెక్టులు వివరించినవారా (7) అభ్యర్థి యివ్వబడుచున్న జీతం వివరములతో పాటు పంపవలెను.

(సంస్థలోపాలు పర్సనల్ అఫీసర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయము)

30 Advt/75-76

వంతెనలపై సుంకంవల్ల 50 లక్షల ఆదాయం

పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ వెంకట్రావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 12— విజయవాడ పట్టణంలో చాలా కాలంగా నిర్లక్ష్యం చేయబడిన ఎలూరు రోడ్డును మరికొంత వెడల్పు చేసి పాగుచేసేందుకు ఎనిమిది లక్షరూపాయల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం త్వరలో అమలు చేస్తారు.

రాష్ట్ర రవాణా, భవనాల శాఖ మంత్రి శ్రీ ఉప్పులూరి వెంకట్రావు విన్న నాయంత్రం ఇక్కడ ఈవిషయంచెప్పారు.

ఈ రోడ్డు నిర్వహణను రహదారుల శాఖ ఇటీవలనే తిరిగి చేపట్టింది.

వంతెనలద్వారా 50 లక్షల రూపాయల ఆదాయం

జూన్ ఒకటవ తేదీనుండి అమలులోకి వచ్చిన వంతెనలపై సుంకం వసూలుచేసే పద్ధతిద్వారా ఏటా మూడు 50 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుందని అయన చెప్పారు. ఈ డబ్బును పూర్తిగా కొత్త రోడ్లు వేయడానికి, వంతెనల నిర్మాణానికి వినియోగిస్తారని శ్రీ వెంకట్రావు అన్నారు. గోదావరి వంతెన ఒక్కదానిమీదనే దాదాపు 50 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుందని మూడు అంచనా.

వంతెనలపై సుంకం వసూలు రద్దు చేయాలని లారీ యజమానుల సంఘం చేసిన విజ్ఞప్తిని ఆయన తిరస్కరించారు. సుంకం విధించే విషయమై కాయ ముందుగానే అన్ని వర్గాల వారితో సంప్రతించామని దాదాపు అందరూ ఈ ప్రతిపాదనకు హర్షం వ్యక్తం చేశారని మంత్రి అన్నారు. రోడ్లను స్వతంత్రంగా నిర్వహించడం కొత్త బాటిని చేయడం వంటి ఉపయోగకరమైన కార్యక్రమాలకై ఈ ధనాన్ని వినియోగిస్తారన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు వారితో చర్చలు జరపనున్నామని అన్నారు.

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కృషిని ఆయన వివరిస్తూ, 1974-75 సంవత్సరంలో అందనాల ప్రకారం రోడ్ల నిర్వహణకు 7.0 కోట్లు, కొత్త కార్యక్రమాలకు 2.31 కోట్లు లభించినట్టు తెలిపారు. 1975-76లో ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చడానికి ప్రయత్నం జరిగింది. 8.4 కోట్లు నిర్వహణకు, నాలుగు కోట్లు ప్రణాళిక పద్దుల కింద లభిస్తున్నాయని శ్రీ వెంకట్రావు వివరించారు.

సుంకం వసూలు హక్కు కోసం జరిగిన వేలంపాట జరిగిందని కూడా మంత్రి తెలపవలసి వచ్చింది.

రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టడానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసే విషయమై వ్రాస్తూంటగా, ఇలాంటి అభిప్రాయ వున్నదని, అయితే దీనిపై మరి కొంత పరిశీలన అవసరమని శ్రీ వెంకట్రావు అన్నారు.

రేషన్ కార్డులు కోసం విజయనగరం వర్తకుని అరెస్టు

15 రాష్ట్రాల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జూన్ 12— ఈ పట్టణంలోని రేషన్ కార్డులున్నాయని వద్దనుంచి ఆ రేషన్ కార్డులను స్వాధీనపరచుకొని వర్తకుని ఈనెల 10వ తేదీన అరెస్టు చేశారు. ఆ వర్తకుని దుకాణాన్ని తనిఖీచేసి, పైన పేర్కొనబడిన అంశం కొన్ని 15 రేషన్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు 250 బోగస్ రేషన్ కార్డులను స్వాధీనం చేసుకున్నామని, ఈ కృషి ఇంకా జరుగుతున్నదని తహసీల్దారు శ్రీ కె. పి. చిన్నరాజు చెప్పారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్వర్యాన జరిగిన శిక్షణ ముగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12— జరిగిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్వాధీనంలో 25 రోజుల పాటు శిక్షణ పొందిన మొన్న పిల్లల్ స్కూల్‌లో పూర్తి అయింది.

పురపాలక శాఖ మంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు పిల్లలకు ప్రసంగించారు. శిక్షణ పొందినవారికి ధృవపత్రాలను పంపిణీ చేశారు.

మొదట అజాం, క్రీడలలో శిక్షణ పొందిన 1,500 మంది పాల్గొన్న "మార్చ్‌ఫాస్ట్"తో ఈ సభ కార్యక్రమం ప్రారంభమయింది.

మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇస్తున్న శిక్షణ ఇప్పటికి ఎక్కువ కాలం లభించినట్లైనా, ఇంకా ఎక్కువ శిక్షణ ఇస్తున్నారు. అనంతరం శ్రీ వి. వి. కిరణ్ సంతోషాన్ని స్వాగతం చెప్పారు.

విశాఖపట్టణం హిందూస్థాన్ పాలిమర్స్ పనివారి వివాదం ట్రిబ్యునలీకు నివేదన

హైదరాబాద్, జూన్ 12— విశాఖపట్టణంలోని హిందుస్థాన్ పాలిమర్స్‌లో పనిచేసే ఉద్యోగుల వేతనం అధ్యయనానికి, ఆ సంస్థ యాజమాన్యానికి వచ్చిన పారిశ్రామిక వివాదాన్ని మధ్యవర్తి నిష్పక్షపాతికి హైదరాబాద్ పారిశ్రామిక వివాదాల ట్రిబ్యునలీకు ప్రభుత్వం నివేదించింది.

మెట్రిక్ లేదా మెడికల్ ఎంట్రన్స్ అడ్మిషన్స్ జరుగుతున్నవి

రవి కళాశాల

గుంటూరు-2.

కానులు, హాస్టల్సు 18 నుండి

వెంటనే కార్డు వ్రాయండి

Phones : 20917, 21192, 21545

C. V. N. Dhan M.A., Director

N.B. మెడికల్ ఎంట్రన్స్ బాలికలకు తప్ప, బాలురకు హాస్టలు వసతి లేదు. క్షమించండి! మిగిలిన క్లాసులవారికి బాలబాలికలకు వేరు వేరు హాస్టల్సు కలవు.

ఎంచుకో! మించుకో!!

శ్రీ గిరిజా గైడ్సు

ను ఎంచుకో! అందరినిమించిపో!!

"శ్రీ గిరిజా గైడ్సు"

3, 4, 5 తరగతులకు మిక్కిలి ఉపయుక్తం!

ప్రచురణ :

శ్రీ గిరిజా పబ్లికేషన్సు

విజయవాడ-1.

ఆహ్వానము

మంగళగిరి కోఆపరేటివ్ మార్కెటింగు సంఘము యొక్క గోదాము నెం. 3, ను గౌ॥ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మాత్యులు, దాసరి శ్రీ కొత్త రఘురామయ్య గారిచే తి 14-6-75 తేదీ శనివారము సా॥ 3 గంటలకు పారంభించబడును. గౌరవ సభ్యులెల్లరు విచ్చేసి యీ కార్యక్రమమును జయప్రదము చేయగోరుచున్నాము.

మంగళగిరి 12-6-75. ఇట్లు పాలకవర్గము

ఆహ్వానం

యూనివర్సల్ ఆక్సిజను కంపెనీ

27_10_21, గవర్నరుపేట, విజయవాడ _2. ఫోను నెం. 75933

గుత్తిరోడ్డు, కర్నూలులో మా ఆక్సిజను ప్లాంటుది. 13—6—75 శుక్రవారం సాయంత్రం 6-00 గంటలకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి గౌ॥ శ్రీ కె. రఘురామయ్య గారు ప్రారంభించు శుభ సమయమున ఎల్లరూ విచ్చేసి తమ శుభాశీస్సులను అందజేయ గోరుచున్నాము.

రాయలసీమ ప్లానింగు & డెవలప్‌మెంటు కమిటి చైర్మన్ శ్రీ కె.బి. నరసప్పగారు అధ్యక్షత వహించెదరు.

కోస్తా ఆంధ్రప్రాంత ప్లానింగు&డెవలప్‌మెంటు కమిటిచైర్మన్ శ్రీమతి బి. జయప్రద గారు ప్లాంట్ స్విచ్ ఆన్ చేయుదురు.

భవదీయులు,

ఎస్.వి. విష్ణువర్ధనరావు, జి. సత్యన్నారాయణ,
మాజేటి వి.ఆర్.కె. ముత్యాలు, పార్టనర్స్.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరాగ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరాగ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు.

ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృధాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరాగ్లం నీటిలో కరుగుట వలన లొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృధాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు వృద్ధమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి :

వీటిలోని నత్రజనిలో కొంత భాగం ముదుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది. భాస్వరాగ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైరుకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి :

గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నల్వయుంది, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరాగ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.

మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

కోరమాండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

చేసుకు చేవ, రైతుకు రొక్కం—గ్రోమోర్

AIYARS-G.F. 427 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

ప్రధానిగా శ్రీమతి ఇందిర కొనసాగింపు

ఆమె నాయకత్వంపట్ల పార్టీకి పూర్తి విశ్వాసం కలదని శ్రీ బారువా ప్రభృతుల ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12— శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాని పదవిలో కొనసాగుతారని. ఆమె నాయకత్వంపట్ల మొత్తం పార్టీకి పరిపూర్ణ విశ్వాసం కలదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా, కేంద్ర మంత్రివర్గంలోని సీనియర్ సహచరులు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై సంతకంచేసిన వారిలో కేంద్ర మంత్రులు శ్రీ జగజీవన్ రామ్, శ్రీ వై. బి. చవాన్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రభృతులు వున్నారు.

అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు ప్రధాని అప్పీలు చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు తుదితీర్పు కాలేదని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాని పదవిలో కొనసాగగలరని. ఆమె రాజీనామా చేసే సమస్యలేదని అధికార వర్గాలవారు చెప్పారు.

అలహాబాద్ హైకోర్టు తన తీర్పు అమలును నిలుపులేసే దృష్ట్యా ప్రధాని పదవినుంచి శ్రీమతి గాంధి రాజీనామా చేసే సమస్యలేదని అధికారవర్గాలవారు చెప్పారు.

ప్రధాని పీఠంలో కొనసాగాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 12 — ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పదవిలో కొనసాగి, దేశభద్రతవ్యాప్తి సామ్యవాద వ్యవస్థను పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ పెంగలరావు నేడు సాయంత్రం ఢిల్లీ వెళ్లే ముందు పత్రికలవారితో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

నేటి ఉదయం ముఖ్యమంత్రి తమ మంత్రివర్గ సహచరులతో అలహాబాద్ హైకోర్టు తీర్పును గురించి ఇష్టాగోష్ఠి జరుపుతూ ఢిల్లీలో వున్న ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ దీక్షిత్ ప్రభృతులతో ముఖ్యమంత్రి టెలిఫోన్‌లో సంప్రదింపులు జరిపారు. ఈ ఎన్నికల తీర్పు వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవికా తన సహచరులతో చర్చలు జరిపారు.

శ్రీ పెంగలరావు ఢిల్లీలో మూడు, నాలుగు రోజులు వుండగలరని.

జలవిద్యుత్ ఉత్పాదనకు తీవ్రమైన అంతరాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 — వర్షాలు పెనుతడవడంతో రాష్ట్రంలో జల విద్యుత్ ఉత్పాదనకు తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. ఎలిమినేటి మీద సరవరా చేస్తానని ఒరిస్సా ప్రభుత్వం వాగ్దానం చేసిన ఎమ్. డబ్ల్యు ల విద్యుత్శక్తిలో 30 ఎమ్. డబ్ల్యు ల విద్యుత్శక్తి మాత్రమే సరవరా చేసేందుకు కారణాన పరిస్థితి మెరుగుపడలేదని రాష్ట్ర విద్యుత్ మంత్రి శ్రీ మోతీ ఒకరు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేశారు.

కమ్లేశ్వర్ పోలింగు కేంద్రంలో సింహాలు

రాజకోట, జూన్ 11— జునాగఢ్ జిల్లాలో కమ్లేశ్వర్ పోలింగు కేంద్రం అవరణలో సింహాలు ప్రవేశించి పోలింగుకు అవరోధం కలిగించాయి.

ఈ కేంద్రం గిర్ అటవీ ప్రాంతంలో ఉన్నది. వాటిలో రెండు మగ సింహాలు, మూడు ఆడ సింహాలు, 3 సింహపు పిల్లలు ఉన్నాయి.

ఈ కేంద్రంలో పోలింగు ఏ మేరకు జరిగిందో తెలియలేదు.

వెంగళరావు వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

పోతున్నవా అనే సందేహాలు ముఖ్యమంత్రి వ్యాఖ్యలో వ్యక్తమైవున్నాయి

శ్రీ వీరమాచనేని

ప్రధాని ఇందిరా గాంధి కాంగ్రెసుపార్టీ, ప్రజల పరిపూర్ణ విశ్వాసాన్ని పొందివున్నారని, ఆమె పట్ల ప్రజలకు, పార్టీకి వున్న అచంచల విశ్వాసం దృష్ట్యా ఎన్నికల కేసు విషయంపై తీర్పు ఇవ్వాలని చేయడం సమంజసంగా వుంటగలదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వేంకటనారాయణ 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో అన్నారు.

అవసరమైతే ఢిల్లీ వెళ్ళవలసి వుంటుందని శ్రీ వీరమాచనేని చిత్తూరు జిల్లా పర్యటన వాయిదా వేసుకోనవచ్చు.

చిత్తూరు జిల్లా రాజకీయ శిబిరం వచ్చే 14, 15 తేదీలలో జరగవలసివుంది.

ఏమైనా ఢిల్లీలో సంప్రదింపులకు మాను అవసరమైతే, అందుకు అనుమతులతో వుండాలనికి ప్రయత్నిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల హర్షం

ప్రధానికి (కమ్యూనిస్టుపార్టీ-మిగతా) పార్లమెంటులో జూన్ 12 వ తేదీ "వర్షకాలపు సమావేశం" ఎదుర్కోవలసి వస్తుంది. ఆనందోత్సాహాలతో వున్నారు.

ప్రధాని ఇందిరాగాంధి రాజీనామా చేయాలని. ఆమె పరిగి మ్యాపింకోర్టు అప్పీలు వెళ్ళడం పూర్తిగా దుష్టసంప్రదాయాన్ని నెలకొల్పడం కాగలదని అంటున్నారు.

నైతికవిలువలకు శ్రీమతి ఇందిరాగాంధి ప్రాధాన్యం ఇవ్వడని, దేశంలో అమలులో వుండే చట్టాలలో అమలుపరిచిన మార్గాన్ని ఆమె కూడా అనుసరించడం అనుచితం కాకపోవచ్చని కొందరు కాంగ్రెసు వాదులు వాపోతున్నారు.

ప్రధాని కమలాపతి త్రిపాఠి అనే దాన్ని కూడా ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లోను. ముఖ్యమంత్రి కార్యాలయంలోను లాబీలలో అర్థపరిభ్రమలు వినవస్తున్నాయి.

మరి కొందరు గుజరాత్ ఎన్నికల పరిణామాల వరకోసం కూడా ఎదురు చూస్తున్నారు.



చింతలపూడిపథకం కొల్లిమర్ల డ్రెయిన్‌పైన వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం. మంత్రులు శ్రీ తనమోలు వెంకట్రావు, శ్రీ గాదిరాజు కృష్ణమూర్తివాయుడు. పార్టీ నాయకులు సర్వశ్రీ కలూరి బసవరావు, శ్రీ పాములపాటి అంకిరెడ్డి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో రెండవ రోజున 60 శాతం పోలింగు

అహమదాబాద్, జూన్ 11— రెండు పోట్ల రాష్ట్ర దివ్యత్వం సంపాదనలు మినహా ఇతరత్రా ప్రశాంతంగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు నేడు పరిసమాప్తమయ్యాయి.

ఈ రెండు సంఘటనలలో 11 మంది గాయపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు 86 నియోజకవర్గాలలోని 67 లక్షల పోట్లలో 60 శాతం పోట్లు పోయినట్టు సమాచారం అందవలసి వుంది.

గత ఆదివారంనాడు తొలిఘట్టం ఎన్నికలలో 95 నియోజకవర్గాలలోని 73 లక్షల మంది వోటర్లలో 67.9 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పైరా, బరోడా, సూరత్, రాజకోట్ జూనాఘడ్ జిల్లాలలోను, రాజధాని నగరమైన గాంధినగర్‌లోను 60 శాతంవరకు పోలింగు పోలయినట్టు.

అనేక నియోజకవర్గాలలో 60 శాతం పైగా పోలింగు జరిగినట్టు వార్తలందాయి. పి. సి. సి అధ్యక్షులు శ్రీ మాధవసింగ్ సోలంకి పోటీచేస్తున్న థరాద్ నియోజకవర్గంలో 92 వేల మంది వోట్లలో 65 శాతం వోట్లు పోలయ్యాయి. పోలింగు దాదాపు చురుకుగా జరిగిన నియోజకవర్గాలలో ఇదొకటి

మాజీ ఇండియా సంస్థానాధీశులు శ్రీ పటేల్ సింగ్ రావు గయక్వాడ్ పోటీ చేస్తున్న బరోడా రూరల్ నియోజకవర్గంలో పోలింగ్ మందకొడిగా (38 శాతం) సాగింది.

సంస్థా కాంగ్రెసు రాష్ట్రకార్యదర్శి శ్రీ మనుభాయ్ పటేల్ పోటీ చేస్తున్న పల్లి నియోజకవర్గంలో మధ్యాహ్నం మూడు గంటల వేళకు 42 శాతం ఓట్లు పోలయ్యాయి.

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మూర్జీ దేశాయికి మంచిపట్టుకుపడి వున్నట్టు భావించబడుతున్న సూరత్ నియోజకవర్గంలో ఉదయం నుంచి పోలింగు చురుకుగా సాగినట్టు వార్తలందాయి.

నేడు పోలింగు జరిగిన 86 నియోజకవర్గాలలో మొత్తం 337 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇందులో ఇండిపెండెంట్లు 152 మంది. కాంగ్రెసు ఈ స్థానాలన్నింటిలోను తన అభ్యర్థులను నిలబెట్టగా, జనతా ఫ్రంట్ మాత్రం 84 స్థానాలలో మాత్రమే పోటీ చేస్తున్నది.

కిసాన్ మజూర్ లోక్‌పక్ష 60 స్థానాలలో తన అభ్యర్థులను నిలిపింది.

రద్దయిన వారి అసెంబ్లీలో మొత్తం 168 స్థానాలలో కాంగ్రెసుకు 140, వారి కాంగ్రెసుకు 16, జనసంఘానికి 3 స్థానాలు, సి.పి.ఐ.కి ఒక స్థానం. ఇండిపెండెంట్లకు 8 స్థానాలు ఉండేవి.

ఇందిరాగాంధి ఫోటోకు వోటరు రాజి

నడియాడ్ నియోజకవర్గంలోని దత్తా పోలింగ్ బూత్‌కి ఒక వోటరు కరెన్సీ నోట్లను దండగా చేసి అలంకరించిన ఇందిరా గాంధి ఫొటోతో పోలింగ్ కేంద్రానికి వచ్చాడు. ఈ కరెన్సీనోట్ల విలువ 1480 రూపాయలు. ఇందిరాగాంధి దేవత వంటదని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఆమెను మన్నాల కొనుక్కుంటాను ఈ మొత్తాన్ని సమకూర్చానని పేర్కొన్నాడు.

బరోడా జిల్లాలోని ఒక కేంద్రం వద్ద 60 సంవత్సరాలకు పైబడిన తొమ్మిదవ అంచుల తమ వోట్లను సమోసు చేశారు

బొగ్గుగని కార్మికులకు బ్యాంకుల ద్వారా వేతనాలిచ్చేయోచన

న్యూఢిల్లీ, జూన్ 11— దేశంలోని బొగ్గుగనులలో పని చేస్తున్న అరు లక్షల మంది కార్మికులకు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించే ప్రతిపాదన విషయాలను కేంద్ర ప్రభుత్వం దూరపెట్టింది.

ఈ పద్ధతి వలన బొగ్గుగని కార్మికులను వడ్డీ వ్యాపారులు దోపిడీ చేయడం తగ్గుతుందని. వారు సంపాదించుకునే అదనపు సొమ్మును వడ్డీ వ్యాపారులు తీసుకుపోతున్నారని అధికారవర్గాలు తెలియాయి.

దాదాపుచేసిన బొగ్గుగనుల కార్మికులకు వారం, 15 రోజుల లెక్కలదాకా నిండు నెల వారీ వేతనం చెల్లించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించినట్టు కూడా ఈ వర్గాలు చెప్పాయి.

డి. ఎ. సమస్యపై ఢిల్లీ చర్చలలో ప్రతిష్టంభన

బకాయిలు చెల్లించనంతవరకు చర్చలు జరపడానికి ఉద్యోగుల తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 11— ఇప్పటివరకు అందుకు రావలసిన అరవై శాతం బకాయిలు చెల్లించడానికి అంగీకరించనంతవరకు చర్చలు. కరవుభత్యం సమస్యపై ప్రభుత్వ ప్రతిపాదనలను చర్చించడానికి కేంద్రోద్యోగుల ప్రతినిధులు నేడు తిరస్కరించారు.

నేడు ప్రభుత్వ ప్రతినిధులతో తిరిగి ప్రారంభమైన చర్చలలో, ఎక్కువ వేతనాల ఇచ్చిందుల దృష్ట్యా, కరవుభత్యానికి సంబంధించిన సూత్రాలను సవరించే విధానపరమైన ప్రతిపాదనలను ప్రభుత్వ వర్గాలవారు చర్చించారని తెలుస్తున్నది.

తమ ప్రధానమైన కోర్కెను అమోదించిన తర్వాతనే ఈ విషయాలు పరిశీలించాలని ఉద్యోగులు ప్రభుత్వ ప్రతినిధులకు చెప్పారు.

ఉద్యోగుల వైఖరిని ఆర్థిక మంత్రి పాటిల్ నుంచి వచ్చిన తర్వాత సవరించడానికి ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరించినట్టు బాగా అర్థమవుతున్నది.

ఈ నెలాఖరున లేదా సంప్రతింపులు జరిగే అవకాశాలున్నాయి.

తర్వాత అఖిల భారత రక్షణోద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. బర్గీ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి. ఎస్. శర్మ మాట్లాడుతూ, కరవుభత్యం పాయింటుల చర్చించడం ప్రభుత్వం నిర్ణయించి తమకొంతవరకు వేతనాలు, డి. ఎ. లు కొత్త నూత్రాలను ఉద్యోగులు పరిశీలించవలసి అన్నారు.

ప్రభుత్వం తన ఆర్థిక ఇబ్బందులన్నింటి సవరించిందని వారన్నారు.

ప్రస్తుత డి. ఎ. రేటును తగ్గించాలనేది ప్రభుత్వం దోరణిగా కనిపిస్తున్నదని, ఈ ప్రతిపాదనను ఉద్యోగులు అంగీకరించబోరని శ్రీ బెర్గీ అన్నారు.

డి. ఎ. బాయిదాలు వెంటనే చెల్లించే సంప్రతింపులకు ఉద్యోగులు సిద్ధంగా వున్నారని ఆయన చెప్పారు.

బ్యాక్‌లాగ్ సమస్యలు సంప్రదింపులలో ఎదురైతే ఒకపాలే డి. ఎ. చెల్లించాలనేది ప్రభుత్వ ప్రతిపాదన అని ఆయన తెలిపారు.

7 పెళ్ళిళ్ళు చేసుకున్న మోసగాని అరెస్టు

వాపూర్, జూన్ 11— ఏడు వివాహాలు చేసుకున్న వారికి. ఇప్పుడు ఇప్పుడు గలనని చెప్పి వారివుంచి పెద్ద మొత్తం సొమ్ము దండుకున్నందుకు పూనాకు చెందిన నారాయణ్ అప్పాజీ కులకర్ణిని అరెస్టు చేయవలసిందిగా వాపూర్ మెజిస్ట్రేట్ నిన్న వారంట్ జారీ చేశారు.

ఇక్కడి ఒక గెజిటెడ్ అధికారి చేసిన ఫిర్యాదుపై ఈ వారంట్ జారీచేయడం జరిగింది. కులకర్ణి తప్పనిసరి. తన భార్యపైన దౌర్జన్యం చేసి. బలవంతంగా కొన్ని ఎత్తాలపై సంతకాలు చేయించుకున్నాడని ఆ గెజిటెడ్ అధికారి ఫిర్యాదు చేశాడు.

కులకర్ణిని పూనా పోలీసులు 29వ అరెస్టు చేశారు. అతని పైగల పెక్కు ఫిర్యాదులను విచారిస్తున్నారు.

కులకర్ణి గత ఏడాది నవంబరులో వాగపూర్‌కు చెందిన శ్రీమతి విజయాన్ని చేసుకున్నారు. ఆమె తనకి ఏకైక భార్య అని చెబుతున్నది.

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ ఉద్యోగుల సమ్మె విరమణ

హైదరాబాద్, జూన్ 12— ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రతింపులు జరపడానికి జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ యజమానులు సుముఖత ప్రకటించిన కారణాన ఆ సంస్థలోని ఉద్యోగులు తమ సమ్మెను మొన్న విరమించారు.

వ్యవసాయ రంగంలో రుమేనియా సహకారం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 11— వ్యవసాయం, ఆహార పదార్థాల పరిశ్రమలు, వీటి విషయాలు రంగంలో కాస్త్రీయ, సాంకేతిక సహకారానికి సంబంధించి ఇండియా, రుమేనియాల మధ్య ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం ప్రకారం 1975-76లో ఉభయ దేశాలమధ్య సమాచారం, విత్తనాల నమూనాలు వ్యవసాయ కొత్తజాతుల పశువులు, శిక్షణా కార్యక్రమాలు మార్పిడి జరుగుతాయి.

ఒప్పందంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ బి. డి. ఓజా, ఇండియాలో రుమేనియా రాయబారి పీటర్ టవాసిలు సంతకాలు చేశారు.

పొరుగు దేశాలతో స్నేహసంబంధాలను, ఉపఖండంలో శాంతి నాదానికు ఇండియా చేస్తున్న కృషికి రుమేనియా అభినందించింది.

ఇండియా, రుమేనియాల మధ్య రెండు రోజులుగా జరుగుతున్న చర్చలలో విదేశాంగ విధానం అంతర్జాతీయ పరిస్థితి గురించి ప్రస్తావించారు.

చర్చలలో రుమేనియా తరపున డిప్యూటి విదేశాంగ మంత్రి కార్నెలి పాకోస్టే ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

నాన్ జర్నలిస్టులకు వేజ్ బోర్డు

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11— పత్రికలలో పనిచేసే నాన్ జర్నలిస్టుల వేతనాల సవరణకు వేజ్‌బోర్డు ఏర్పాటుచేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ శ్రీ ఎం. జి. పాలేకర్ వేజ్‌బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. బోర్డులో మిగిలిన సభ్యులు, హిందుస్తాన్ టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పరమేశ్వరన్, పత్రికా రంగానికి చెందిన శ్రీ కె. ఎస్. దేశపాండే. అఖిల భారత జర్నలిస్టుల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. కొల్హాపుర్కర్. అఖిల భారత జర్నలిస్టుల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సతీ. కపూర్. వార్తా మెంటర్ పత్రికకు శ్రీ ఎ. పి. జగదీశ్. ప్రభుత్వ రిటైర్డ్ కార్యదర్శి శ్రీ ఆర్. పి. దత్.

బర్మాలో విద్యార్థుల అల్లర్లకు చైనా భక్తుల ప్రేరేపణ

సింగపూర్, జూన్ 11— ఇటీవల చెలరేగిన విద్యార్థుల అల్లర్లకు చైనాకు విధేయులుగా వుండే కమ్యూనిస్టువర్గం ప్రేరేపణ వున్నదని బర్మా ప్రభుత్వం నేడు ఆరోపించింది.

ఈ అల్లర్ల ఫలితంగా రంగూన్, మాండలే నగరాలలోని కళాశాలలను విరవధికంగా మూసివేయడం జరిగింది.

కంబోడియా, దక్షిణ వియత్నాంలో వలె ఇక్కడకూడా ప్రభుత్వాన్ని కూలగొట్టడం లక్ష్యంగా చైనా అనుకూలమైన శక్తులు, నాపడాలవలసిన విద్యార్థుల ఆందోళనలో ప్రముఖస్థానం వహించినట్టు బర్మా ప్రభుత్వం ఆరోపించింది.

విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 11— కూలీరేట్లను పెంచాలని, కరవుభత్యం, సరియైన భత్యాలను సవరించాలని కోరుతూ జూలై 15 న జరిపే దాంపర సమ్మెలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులోని ఉద్యోగుల సంఘాలన్నీ పాల్గొనవలసిందిగా కోరుతూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్బురి రసూల్ మొన్న ప్రకటన చేశారు.

ఇండియాకు మరి మూడు బంగారు పతకాలు

ఆసియా క్రీడోత్సవాలలో

సియోల్, జూన్ 11— ఇక్కడ జరుగుతున్న ఆసియా అమెచ్యూర్ అథ్లెటిక్స్ పోటీలలో నేడు రెండవ రోజున ఇండియా మూడు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు, ఒక కంచు పతకం సాధించింది. పురుషుల షాట్‌పుట్ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, పురుషుల లాంగ్ జంప్, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాలు పొందింది.

పురుషుల పందెములో పరుగుపందెంలో మూడవస్థానం లభించింది.

ఇండియా మొత్తం ఎనిమిది పతకాలు సంపాదించి జపాన్‌తో సమానంగా వుంది. రెండోస్థానం మలేషియా జరిగిన మొదటి ఆసియన్ పోటీలలో జపాన్ ప్రథమస్థానం పొందింది.

అప్పీలుకు ఏర్పాట్లు

(1 వ పేజి తరువాయి)

లకు ఎ.ఐ.సి.సి. కార్యాలయంలో సమావేశమై అలహాబాద్ హైకోర్టు తీర్పు గురించి చర్చిస్తారు.

ఉపసమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ విశ్వాసాన్ని పునరుద్ధరించి ప్రధాని పదవికి రాజీనామా చేయవలసిందిగా కోరగలమని డాక్టర్ సయ్యద్ మహమ్మద్ (ఎం. పి.) పత్రికలవారితో చెప్పారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించే విద్రోహ శక్తులపట్ల అప్రమత్తత

ఉత్తర మండల సంఘ సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

శ్రీనగర్, జూన్ 11— ప్రభుత్వ శాంతి భద్రతల యంత్రాంగానికి తీవ్ర సవాళ్లను సృష్టిస్తున్న పరిణామాలను ఎదుర్కొనడానికి ప్రయత్నం అంతా, అప్రమత్తంగా వుండాలని కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

దేశంలో ప్రస్తుతంవున్న అర్థిక యుద్ధం ఈ పరిణామాలను మరింత పెంచుతున్నాయని ఆయన అన్నారు

"ఈ సవాళ్ళన్ని మనకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించడానికి స్థిరమైన వైఖరి, అప్రమత్తత అవసరం" అని శ్రీ రెడ్డి ఉద్ఘాటించారు.

పంజాబ్, హరియానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రులు, ఢిల్లీ, చండీగఢ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులతో సహా 40 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

చేక్ అబ్దుల్లా స్వాగతోపన్యాసం చేశారు.

ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు, అల్పసంఖ్యాకులు, ప్రాంతీయ, మతతత్వ శక్తులు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, ఉద్యమం చేయడాన్ని శ్రీ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

దేశంలో ప్రస్తుతంవున్న అర్థిక యుద్ధం ఈ పరిణామాలను మరింత పెంచుతున్నాయని ఆయన అన్నారు

"ఈ సవాళ్ళన్ని మనకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించడానికి స్థిరమైన వైఖరి, అప్రమత్తత అవసరం" అని శ్రీ రెడ్డి ఉద్ఘాటించారు.

పంజాబ్, హరియానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రులు, ఢిల్లీ, చండీగఢ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులతో సహా 40 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

చేక్ అబ్దుల్లా స్వాగతోపన్యాసం చేశారు.

ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు, అల్పసంఖ్యాకులు, ప్రాంతీయ, మతతత్వ శక్తులు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, ఉద్యమం చేయడాన్ని శ్రీ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

అక్టోబరు వరకు పెట్రోల్ ధరల పెంపుదల వాయిదా

విజయవాడ, జూన్ 11— పెట్రోల్ ధరలు పెంచే తర్వాత కనీసం వచ్చే అక్టోబరు వరకు వాయిదా వెయ్యాలని పెట్రోల్ ఉత్పత్తి దేశాల మంత్రులు నేడు నిర్ణయించారు.

పెట్రోలు ధరలు డాలర్లలో గాక, మనం కొనుక్కున్న కరెన్సీలో నిర్ణయించాలని అంతకు ముందు తమకున్న నిర్ణయాన్ని వాయిదా వెయ్యడానికి పెట్రోల్ ఎగుమతి దేశాల మంత్రుల సమావేశం అంగీకరించింది.

లండన్, జూన్ 12— ప్రపంచ పెట్రోలు ధరల పెంపుదల నేడు ఎన్నడూ లేనంత అత్యధిక స్థాయికి ఎగిసిపోయింది.

సంస్థా కాంగ్రెసు నుంచి హితేంద్రదేశాయ్ రాజీనామా

జనతా ఫ్రంట్‌లో పార్టీ చేరడం ఆత్మ విధ్వంసక చర్యగా అభివర్ణన



అహమ్మదాబాద్, జూన్ 12 — జనతా ఫ్రంటులో చేరడం ద్వారా సంస్థా కాంగ్రెసు ప్రకటించిన విధానాన్ని కోల్పోయి, ఆత్మ విధ్వంసక పథంలో పడిన దృష్ట్యా అసంతృప్తితో, క్రియాశీల రాజకీయాలకు తాను రాజీనామా చేసినట్టు గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ నేడు ప్రకటించారు.

నేటి ఉదయం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ హితేంద్ర దేశాయ్ తన నిర్ణయాన్ని ప్రకటించారు.

ప్రస్తుతానికి ఏ ఇతర పార్టీలో చేరే ఉద్దేశంలేదని, కొత్త కాంగ్రెస్‌లో చేరే ఉద్దేశం అసలే లేదని ఆయన అన్నారు.

తాను విడిపత్రాయంలో సంస్థా కాంగ్రెసులో చేరానని, ఆ సంస్థనుంచి వైదొలగాలన్న నిర్ణయానికి ఇతరుల ప్రేరణ ఏమీ లేదని అయిన స్పష్టం చేశారు.

ప్రజలంతా ఎదురుచూస్తున్న ప్రధాని ఎన్నిక వివాదంపై తీర్పుతోగాని, గుజరాత్ ఎన్నికల ఫలితాలతోగాని తన నిర్ణయానికి సంబంధం లేదని అయిన అన్నారు.

శ్రీ దేశాయ్ తన రాజీనామా లేఖను గుజరాత్ (సంస్థా) ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. జె. పటేల్‌కు పంపించారు. తన రాజీనామా ఉద్దేశాన్ని గురించి శ్రీ పటేల్‌తో ఆయన టెలిఫోన్‌లో కూడా మాట్లాడారు.

అయితే, పార్టీ కార్యవర్గం సమావేశమై తన నిర్ణయం గైకొనేవరకు రాజీనామాను విలీనం చేయాలని శ్రీ పటేల్ తనను కోరారని, అయితే తన నిర్ణయం తిరుగులేని దని నిర్ణయం కనుక తాను సంస్థనుంచి వైదొలగనున్నట్టు తెలియచేశానని శ్రీ దేశాయ్ అన్నారు.

గుజరాత్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న రోజునే ఈ రాజీనామా నిర్ణయాన్ని ఎందుకు చేయడం జరిగిందని విలేకరులు ప్రశ్నించగా, ఈ నిర్ణయాన్ని తాను ఇంతకుముందే గైకొన్నా జనతా అభ్యర్థులుగా పోటీచేస్తున్న తన పార్టీ అభ్యర్థుల ఎన్నిక అవకాశాలు సన్నగిల్లరాదన్న భావనలో ఇంతవరకు దానిని ప్రకటించలేదు జరుగలేదని ఆయన జవాబిచ్చారు

1960లో కాంగ్రెసులో చీలిక వచ్చినా పాతకాంగ్రెసు సంస్థ అధ్యక్షులకు కట్టుబడి వుండగలమన్న ఆశతో తాను పాతకాంగ్రెసులోనే వున్నానని, 1971లో జనసంఘం, స్వతంత్ర పార్టీల వంటివాటితో పాత కాంగ్రెసు చేతులు కలపడం తనకు అసంతృప్తి అయింది. ఈ పొరపాటు తరువాత జరుగనున్న అసెంబ్లీ పార్టీలో కొనసాగినా, అసంతృప్తిని తగ్గించేయడం జరిగిందని అయిన వివరించారు.

నాన్ జర్నలిస్టులకు వేజ్ బోర్డు

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 11— పత్రికలలో పనిచేసే నాన్ జర్నలిస్టుల వేతనాల సవరణకు వేజ్‌బోర్డు ఏర్పాటుచేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ శ్రీ ఎం. జి. పాలేకర్ వేజ్‌బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. బోర్డులో మిగిలిన సభ్యులు, హిందుస్తాన్ టైమ్స్ మేనేజింగ్ సంతోష్ నవాత్, పరిశ్రమల ఎత్తిక శాఖ చెందిన శ్రీ కె. ఎస్. దేశపాండే. అఖిల భారత జర్నలిస్టుల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. కొల్హాపుర్కర్. అఖిల భారత జర్నలిస్టుల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సతీ. కపూర్. వార్తా మెంటర్ పత్రికకు శ్రీ ఎ. పి. జగదీశ్. ప్రభుత్వ రిటైర్డ్ కార్యదర్శి శ్రీ ఆర్. పి. దత్.

సిబ్బందినిర్లక్ష్యంవల్ల థర్మల్ కేంద్రంలో అగ్నిప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జూన్ 11— సాంకేతిక పనివారి నిర్లక్ష్యంవల్ల పాల్వంచ థర్మల్ స్టేషన్‌కు జరిగినట్టుగా ఏర్పడిన సంఘటన ఒకటి ఇటీవల జరిగింది.

ఏడవ నెంబరు యూనిట్ ఏడు గంటలకు "బి" పవర్ సేవర్ స్విచ్ గేర్లకు నిప్పంటుకున్నట్టు పాల్వంచ థర్మల్ స్టేషన్ కేంద్రం నుంచి కొత్తగూడెం అగ్నిమాపక కేంద్రానికి వర్తమానం అందింది.

అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని నాలుగు గంటల గేర్లకు మంటలు అదుపులోకి తెచ్చారు.

సాంకేతిక పనివారి అసమర్థత నిర్లక్ష్యం, స్విచ్‌గేర్లు "ఇయరింగ్" నిర్వహణపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలకు పైబడిన ఆస్తి నష్టమైనట్టు అంచనా.

రెడ్ల సంఘం — గుంటూరు

ఆహ్వానం

గుంటూరులో ఉన్న సంఘ స్థలములో **రెడ్డి హాస్టల్** కట్టుట విషయమును గురించి **15-6-75** నాడు కి గుంటూరు పి. బి. టి. (మంగళగిరి రోడ్) కంపెనీ ప్రక్క శ్రీ

చరిత్రాత్మకమైన తీర్పు చెప్పిన జస్టిస్ సిన్హా

2.17 లక్షల విలువైన వజ్రాల అపహరణ

బొంబాయిలో సంఘటన

బొంబాయి జూన్ 12— నగరంలోని ఒక నగల దుకాణదారుడు తనకు ప్రముఖ పారిశ్రామికవేత్త పరిచయం చేసిన వ్యక్తి వల్ల 2.17 లక్షల విలువైన వజ్రాలను కోల్పోయిన సంఘటన ఒకటి తెలిసింది.

ఒక వ్యాపారికి కొన్నవజ్రాలు చెప్పి ఆ మోసగాడు 323 వజ్రాలు [illegible] తమ కున్నాడని పోలీసులకు చెప్పాడు. వ్యాపారికి వజ్రాలు చూపించి బేరం కుదుర్చుకొనడమే కాక మోసగాడు నగరం వదలకుండా చెప్పి వ్యాపారి అఫీసుకు తీసుకువెళ్ళాడట.

నగల వర్తకుని ఆఫీసు నిండుగా రూమ్లో కూర్చుండిబెట్టి మోసగాడు పరారయ్యాడు.

అవనిగడ్డ సమితిలో ఖరీఫ్ సాగు కార్యక్రమం

అవనిగడ్డ జూన్ 12— కృష్ణా జిల్లా అవనిగడ్డ సమితి ఈ సంవత్సరం ఖరీఫ్ పంట వరకాలు పూర్తయ్యాయి. 15 వేల ఎకరాలలో అధిక దిగుబడినిచ్చే వరిసంగ దాను వెయడానికి నిర్ణయించారు. ఈ ఉద్యమం సంబంధంగా సమితి విస్తరణాధికారులు, గ్రామాధికారి అధికారులకు శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని కోడూరులో ఏర్పాటుచేశారు.

కార్యక్రమానికి సమితి ప్రెసిడెంటు శ్రీ కోటి శివపెద్దిరాజు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. అమ్మిరాజు, అదనపు అధికార, అనధికార ప్రముఖులు మాట్లాడారు.

రాష్ట్రంలో మూడు వేల యువజన క్లబ్‌లు

మంత్రి శ్రీ శ్రీరామమూర్తి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, జూన్ 12— రాష్ట్రంలో మూడు వేల గ్రామీణ యువజన క్లబ్‌లను ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తున్నదని పాడిపంట సంక్షేమ, యూత్ సర్వీస్ శాఖల మంత్రి శ్రీ భక్తం శ్రీరామమూర్తి చెప్పారు. నిర్మాణాత్మక పనులలో యువజనులను కలుపుకొనడానికి వీలుగా ఈ సంవత్సరం ఈ క్లబ్‌లను కొత్తగా ఏర్పాటు చేస్తారు.

చిత్తూరులోని నెహ్రూ యువక కేంద్రం ఏర్పాటుచేసిన కుట్టు [illegible] మంత్రికి అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి రత్నాబాయి శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. యువజన కార్యకలాపాలను జిల్లా అంతటికీ వ్యాపింపజేయవలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెసు కమిటి ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. ఎల్. నారాయణ సభంగిం దారు సభికులకు శ్రీ వి. రామలింగారెడ్డి స్వాగతం చెప్పారు.

స్థానిక గవర్నమెంటు హాస్టలు భవనానికి మంత్రి అకస్మాత్తుగా వెళ్ళి, బాలురకు, బాలికలకు రెండు హాస్టల్ భవనాలను నిర్మించడానికి రెండు లక్షల రూపాయలు ఇస్తారని ప్రకటించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ ఎం. వి. సుందర రావు, శ్రీ టి. వెంకటేశ్వరరావు మంత్రి వెంట ఉన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ రాజారావుతో వారు చర్చలు జరిపారు.

హిందూపురంలో వర్షపుజల్లులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, జూన్ 12— పట్టణంలో వర్షపుజల్లులు పడడంతో వేసవి మండు టెండల తాకిడి తగ్గి వాతావరణం మారిపోయి పొలాలకు కళకళ చేకూరుతున్నది.

నాట్లు వేయడానికి అనువుగా ఇ కాలం వర్షం పడవలసివున్నది.

తాలూకాలో గత సంవత్సరం విండిన చెరువులు నిండిపోయాయి.

రోజూ అడపాదడపా వర్షపుజల్లులు పడుతూ, ఆకాశం మేఘావృతమై వుంటున్నది.



ఖమ్మం జిల్లా బూర్గంపాడు తాలూకాలోని అడవులలో ఇటీవల జరిపిన దాడులలో ఉగ్రవాదుల ఆయుధాల తయారీ కర్మాగారాన్ని పట్టుకున్న పోలీసు అధికారులు శ్రీ పి. సుబ్బారావు (అశ్వారావుపేట పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్), శ్రీ ఎం. ఎ. దారీ (బయ్యారం పవ్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్), శ్రీ కె. కోదండరెడ్డి (సర్కిల్ ఇన్‌స్పెక్టర్, బయ్యారం) శ్రీ మహమ్మద్ జానీ (సబ్ ఇన్‌స్పెక్టర్, మణుగూరు).

ప్రధాని ఎన్నికల కేసులో లాయర్లు ఖరే, భూషణ్

అలహాబాద్, జూన్ 12— అలహాబాద్ హైకోర్టులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తరఫున వాదించిన శ్రీ ఎస్. సి. ఖరే, శ్రీ రాజ్‌నారాయణ్ తరఫున వాదించిన శ్రీ శాంతిభూషణ్ సమర్థ న్యాయవాదులే గాక, భిన్న రాజకీయ ధోరణులు గల క్రియాశీల రాజకీయ వేత్తలు కూడా.

62 సంవత్సరాల వయస్సు కలిగి పొడవుగా సన్నగా వుండే శ్రీ ఖరే అధికార కాంగ్రెసువారే కాకుండా కలవాడు. ప్రస్తుత న్యాయపోరాటంలో అయన ప్రత్యర్థి శ్రీ శాంతిభూషణ్ పాత కాంగ్రెసు కోశాధికారి. అయన వయస్సు 49 సంవత్సరాలు.

1912 లో జన్మించిన శ్రీ ఖరే 1934 నుంచి న్యాయవాదిగా పని చేస్తున్నారు. అప్పటికి శ్రీ శాంతిభూషణ్ ఇంకా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు.

శ్రీ శాంతిభూషణ్ 1925వ సంవత్సరంలో జన్మించారు.

ఇరవై సంవత్సరాల వయస్సులోనే ఆ ఇద్దరు న్యాయవాదులు సైన్స్‌లో డిగ్రీలు పుచ్చుకున్నారు. అలహాబాద్ విశ్వవిద్యాలయం నుంచి 24 సంవత్సరాల వయస్సులో ఉభయులు న్యాయ పట్టా పొందారు. వెంటనే న్యాయవాద వృత్తి ప్రారంభించారు.

శ్రీ శాంతిభూషణ్ మొదటి సారి 1969లో ఉత్తరప్రదేశ్ అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. ఆ పదవిలో నియమితులైన వారిలో అయన చిన్నవారు. శ్రీ ఖరే ఉత్తరప్రదేశ్‌లో హైదరాబాదులో న్యాయవాదిగా పేరు పొందారు.

"గత సంవత్సరం 2.15 లక్షల రూపాయల మేరకు ఆదాయం వస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మరే న్యాయవాది ఆ మొత్తం ఆదాయానికి కూడా లెక్కలు దాఖలు చేయలేదని శ్రీ ఖరే చిన్న వ్యాఖ్యానించారు.

శ్రీ ఖరే 1938లో కాంగ్రెసు పార్టీలో చేరారు. 1940లో మహాత్మా గాంధీ ప్రారంభించిన "వ్యక్తి సత్యాగ్రహం"లో పాల్గొని అరెస్టు అయ్యారు.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలో దేశ రక్షణ నిబంధనల కింద శ్రీ ఖరేను అరెస్టు చేశారు. తొమ్మిది నెలల పాటు జైలులో వున్నారు. ఆ కాలం పూర్తి కాగానే అయనను డిటెయిన్ చేసి 1944లో విడిచి పెట్టారు.

1947లో బి. ఎల్. డిగ్రీ సంపాదించిన తరువాత శ్రీ శాంతిభూషణ్, తన తండ్రి శ్రీ సత్యమిత్ర నాయకత్వం క్రింద న్యాయవాద వృత్తి ప్రారంభించారు.

1962లో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ న్యాయవాదిగా నియమితులైనారు. 1965లో శ్రీమతి సుచేతా కృపలానీ ప్రభుత్వ కాలంలో అదనపు అడ్వొకేట్ జనరల్‌గా ప్రమోట్ అయ్యారు. 1967లో శ్రీ చరణ్ సింగ్ సంయుక్త విధాయక శాఖ మంత్రి వర్గం ఏర్పాటు చేసినప్పుడు అయన తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు.

1968 జులై నుంచి కొంతకాలంపాటు శ్రీ శాంతిభూషణ్ అదాయం పన్ను శాఖ సీనియర్ న్యాయవాదిగా పనిచేశారు.

శ్రీ సి. బి. గుప్తా ప్రభుత్వం కాలంలో 1969 మార్చి తొమ్మిదవ తేదీన అయన రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌గా నియమితులయ్యారు.

శ్రీ శాంతిభూషణ్ అడ్వొకేట్ జనరల్‌గా నియామకానికి ముందు ఆ ఉద్యోగంలో శ్రీ కె. ఎల్. మిశ్రా 17 సంవత్సరాల పాటు అడ్వొకేట్ జనరల్‌గా వున్నారు. శ్రీ మిశ్రా ప్రస్తుత ఎటర్జీ సందర్భ కొంత కాలం శ్రీమతి గాంధీ తరఫున వాదించారు.

ఈ కేసు వాదనలో శ్రీ శాంతిభూషణ్‌కు శ్రీయుతులు రమేష్ శ్రీవాస్తవ, డాక్టర్ ఆర్. ద్వివేది, టి. ఎస్. పుష్కర్ ఎం. సి. గుప్తా వంటి మంది ఇతరులతో వారు తోడ్పడ్డారు.

శ్రీ ఖరేకు ఇతరులతోపాటు శ్రీ జె. ఎస్. టండన్, శ్రీ వి. ఎస్. ఖరే, శ్రీ ఎస్. కె. ముఖర్జీ తోడ్పడ్డారు.

మోటారురోడు ట్యూబులో అక్రమంగా సారా చేరవేసిన నేరానికి ఇద్దరికి కఠినశిక్ష

విశాఖపట్నం, జూన్ 1— మోటారు కారు ట్యూబులో 10 లీటర్ల చొప్పున సారాను అక్రమంగా చేరవేస్తున్న నేరానికి విశాఖపట్టణం జిల్లా సభ్యులు అప్పలనాయుడు భార్య శ్రీమతి పద్మావతి, లోపల్లి దాంబ్రు మహాపాత్రుడు శ్రీ ఎ. జెమిడు అనే వారికి చెరి రెండు సంవత్సరాల కఠిన శిక్షను విశాఖపట్టణం మొదటి అదనపు జిల్లా ముఖ్యాధికారి ప్రకటించారు. శ్రీ కె. శ్రీహరిరావు తీర్పు చెప్పారు. ఈ అరెస్టులు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రామయ్య నిర్వహించారు.

వర్గీకృత ప్రకటన

WANTED

Wanted Agents to book orders For Our 1976 Calanders and labels - Maximum Commission - Contact :
Ram offset Printers,
Sivakasi-626 123.

రైతు యొక్క నమ్మకమైన స్నేహితుడు

లుకాకో డీజిల్ ఇంజన్ పంప్ సెట్

5 మరియు 6 హార్స్ పవర్ ఇంజన్

ప్రత్యేక విశిష్టతలు:
- గ్యారంటీగల నీటి—సరఫరా
- తక్కువ డీజిల్ ఖర్చు
- శ్రమలేని నిర్వహణ వాగ్దానం

ఈ యంత్రము చేయు మిల్లు లేదా చెరకు క్రషరుమీదను 'ఫ్రైడ్ పూవర్'గా కూడ వుపయోగించబడుచున్నది.

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్ లిమిటెడ్ వారిచే కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ కొఱకు తయారు చేయబడిన యంత్రము.

పంప్ రకము	పంపు డెలివరీ మి.మీటర్లు	హెడ్ రేంజి మీటర్లు	లీటర్/సెకను శక్తి
తెఇ పంప్	50 నుండి 100	8 నుండి 22	5 నుండి 28.5
ఎన్‌డబ్ల్యు పంప్	50 నుండి 125	4 నుండి 24	6 నుండి 46
సెల్ఫ్ ప్రైమింగ్ పంప్ ఎన్‌పి 3ఎల్ పంప్	80	8 నుండి 20	4 నుండి 20
తెటి పంప్	80 నుండి 100	5 నుండి 12	10 నుండి 32



కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
333, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్ 500 003

PRATIBHA/755/TEL

అరెరే! ఈ కీటకాలు నాశనం చేసిపారేసాయి...

VOLTAS

తయారు: మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ లి., (ఆంధ్ర) 18/251, ఏచ్చవ హనుమయ్య వీధి, గాంధీనగర్, విజయవాడ — 3.

ఆధములోని ముద్దులగుమ్మ ఏమని అంటుంది? అంతులేని అదృష్టమంతా నీదే నంటుంది!

నేడే రాజమండ్రిలో ఆరవ డ్రా

మీ అభిమాన తారలు హాస్యనటుడు ధాన్‌బాబు మరియు కుమారి రోజారమణి లక్కీనెంబర్లు తీయుదురు.







Printed & Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.